ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను
విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక


ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 9 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 103 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కేటీఆర్.. దమ్ముంటే రాధాకృష్ణను టచ్ చెయ్



## కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది

అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
మానుకోటలో పేదలకు
ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



మహబూబాబాద్,జూలై8:బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి



## ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

పలువురు కేంద్రమంత్రులతో భేటీ
సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన



న్యూఢిల్లీ,జూలై8:
న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు

## సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు



హైదరాబాద్,జూలై8: నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది,

## మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ



హైదరాబాద్,జూలై8:జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాహ్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
కారులో మంటలుచెలరేగడంతో నలుగురి దేహాలు బుగ్గి



## భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి
హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు



భద్రాచలం,జూలై8: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను హుటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో

## అధికారం లేకపోయేసరికి కేటీఆర్ నిలవడం లేదు

డైరెక్ట్ ఎమెల్యే అయినోడికి రాజకీయాలు ఏం తెలుసు
పదేళ్ల పాలన వెలగబెట్టిన వారి చరిత్ర ప్రజలకు తెలుసు
రేవంత్‌ను గోకుడు ఎందుకు...తిట్టు తినడమెందుకు
మిడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్





సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే

పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్,జూలై8: అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ- వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు- తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్‌ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు. బాంబు బెదిరింపుతో అప్రమత్తమైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు సిటీ- సివిల్ కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు ప్రారంభించాయి. ప్రతి కోణాన్ని సమీక్షిస్తూ, కోర్టు భవనం అంతటా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. కోర్టు సమీపంలోని పాత సీపీ కార్యాలయం ఉండటంతో భద్రతను మరింత కఠినంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ, ఫోన్ కాల్ ఉద్భవించిన మూలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ బెదిరింపు కాల్ నకిలీగా ఉందా లేదా వాస్తవమైనదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. స్థానికులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల్లో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి భద్రతా బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్‌లో కోర్టుల భద్రతపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది





ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు- ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ

హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# అధికారం లేకపోయేసరికి కేటీఆర్ నిలవడం లేదు

హైదరాబాద్,జూలై8:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళు తున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం డిల్లీ వెళ్ళారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు డిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యనే. మీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారు. మేము సత్రం నడపడం లేదు, మీరు తిడితే మేము తిడతం. సీఎం రేవంత్ రెడ్డిని గోకుడు ఎందుకు, తన్నించుకోవడం ఎందుకు?. తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మేం పది తిడుతున్నాం. కేటీఆర్ అమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రిగా చేసాడు. చర్చ అసెంబ్లీలో చేయాలా?, కల్లు కాంపౌండ్‌లోనా?. కల్లు కాంపౌండ్‌కు రా అంటే ఎట్లా?. వెయ్యి కోట్లు పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబం. కేటీ-ఆర్ అబద్దాల కోరు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# కేటీఆర్.. దమ్ముంటే ధాధాకృష్ణను టచ్ చెయ్

కేటీఆర్.. తెలంగాణ మీ అయ్య జాగీరా? అని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ నిజామాబాద్ జిల్లా బిర్కూర్‌కు చెందిన వ్యక్తి అని, దమ్ముంటే ఆయన్ను టచ్ చేసి చూడాలని సవాలు చేశారు. 'ఆంధ్రజ్యోతి'కి కాంగ్రెస్ అండగా ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ శ్రేణులు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'పై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ములుగు జిల్లాలో ఆంధ్రజ్యోతి విలేకరిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసినట్లుగా బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి సీతక్క ఆరోపించారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసింది, ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి యత్నిస్తున్నదీ బీఆర్ఎస్ నేతలే అన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడికి బీఆర్ఎస్ నాయకులను రెచ్చగొడుతోంది కేటీఆరేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు పూర్తి స్వేచ్ఛ ఉందని రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 'ఆంధ్రజ్యోతి'పై దాడి చేస్తే టీ న్యూస్ కార్యాలయంపై గంటలోపు దాడి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల తీరు తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బ తీసేలా ఉందన్నారు. పత్రికలు నిజాలు చెబితే జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు వాటి మీద దాడులు చేసి, సిగ్గు లేకుండా సమర్థించుకునేలా మాట్లాడడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. కేటీఆర్, హరీశ్, జగదీశ్‌రెడ్డి తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే.. దాడులు ఉంటాయని బెదిరిస్తున్నారని, బిహార్ తరహా రౌడీయిజాన్ని తెలంగాణలో అమలు చేసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారికి వ్యతిరేకంగా ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేసి, దారికి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తప్పు ఉంటే పత్రికల్లో ఎత్తిచూపుతారని, మంచి ఉంటే దాన్నే ప్రజలకు తెలియజేస్తారని అన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతికి తాము మద్దతుగా నిలుస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకూ పతనం కావడంతో కేటీఆర్ మైండ్ పని చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడులు చేస్తామని చెప్పారని.. 'కేటీఆర్.. నీకు దమ్ముంటే ఆంధ్రజ్యోతిని టచ్‌చేసే ముందు నన్ను, నా కార్యకర్తలను టచ్ చేయి' అని సవాలు చేశారు.

రాధాకృష్ణ తెలంగాణ బిడ్డ అన్నారు.

పదేళ్ల పాటు ఆంధ్రా ప్రజల్ని వాడుకొని.. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రా అని వేరు చేసి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 'బిడ్డా.. ప్రాంతాలు, కులాల పేరుతో వేరుగా మాట్లాడితే ఉరికించి కొడతాం. కేటీఆర్.. మీడియా మీద చెయ్యేస్తే నీ అంతు చూస్తా' అని హెచ్చరించారు. గతంలో ఏబీఎన్‌పై నిషేధం విధిస్తే సుప్రీంకోర్టుకు వెళ్లి అనుమతులు తెచ్చుకున్నారని గుర్తుచేశారు.

ఖబడ్దార్ బీఆర్ఎస్..

నిజాలను నిగ్గు తేల్చే ఆంధ్రజ్యోతిపై దాడి చేస్తామని బెదిరిస్తారా? ఖబడ్దార్ బీఆర్ఎస్.. ఖబడ్దార్ కేటీఆర్.. అంటూ గడ్డిఅన్నారం చౌరస్తాలో మంగళవారం మూసారాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చే ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై అక్కసు వెళ్లగక్కుతారా? అని మండిపడ్డారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచే ఆంధ్రజ్యోతిపై దాడులకు కుట్రలు పన్నితే కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష చర్యలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

మీడియా అనుకూలంగా ఉంటే పూలదండలు, లేకుంటే దాడులు చేస్తామనడం సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య తెలిపింది. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ దాడులు చేస్తే కేటీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సమాఖ్య సెక్రటరీ జనరల్ సాగరపు ప్రసాద్ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ పార్టీకి ఏబీన్-ఆంధ్రజ్యోతి సహకరించిందని గుర్తుచేశారు. ఆంధ్రజ్యోతి ప్రజల పత్రిక, ఏబీఎన్ దమ్మున్న చానల్.. ఈ సంస్థలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మీడియా సంస్థలపై చెయ్యేస్తే టీ న్యూస్ అంతు చూస్తామన్నారు.

# ఘనంగా ఉండ్రు శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు..










**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు జాల పుల్లారావు క్లబ్బు ల కోశాధికారి ఉయ్యూ రి రామకృష్ణ గద్దె నీరజ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఉండ్రు శ్యాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాటూరుపేటకు చెందిన అనారోగ్యంతో మరణించిన అంబడిపూడి నాగరాజు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో వల్లపురం కు చెందిన ఎండ్రాతి మంగయ్య పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ సభ్యులందరూ తమ తమ పుట్టినరోజులు పెళ్లిరోజుల సందర్భంగా నిండు మనసుతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని

కేక్ కట్ చేసి లయన్స్ సభ్యులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉండ్రు వరలక్ష్మి జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు విజిటింగ్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు తల్లాడ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావుజిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు

గాట్ సభ్యులు కొల్ల రాంబాబు క్లబ్బు సహాయ కార్యదర్శి కట్లసురేష్ ఏపూరి రాజారావు నల్లమోతు లక్ష్మీనారాయణ పులి కృష్ణార్జున రావ్ గొల్లమండల బాబు మిట్టపల్లి సత్యంబాబు మచ్చా రామారావుకొమ్మన బోయిన గోపి గోగుల నాగేశ్వరరావు చిన్న మరియు లయన్స్ ఐ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని, ఉద్యోగాన్ని కల్పిస్తాయి..






## డాక్టర్ కాపా మురళీకృష్ణ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 /వైరా (అక్షరంన్యూస్)**

చిన్ననాటి నుండే విద్యార్థిని విద్యార్థులు ఆటలాడటం ద్వారా ఎంతో ఆరోగ్యంగాను, ఉల్లాసంగా, ఉత్సాహంగా మానసిక ఆనందం పొందటంతో చదువులోనూ రాణిస్తారని జీవితంలో స్థిరపడతారని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి దేశానికి మంచి పేరు తెస్తారని లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. స్థానిక గుట్ట బడి పాఠశాల యందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా గవర్నర్ అయిన మదన్మోహన్ రేపాల పుట్టినరోజును పురస్కరించుకొని వారి దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వటం చాలా అభినందనీయమని, ప్రభుత్వాలు కూడా ఆటలకు ఎంతో విలువనిస్తున్నాయని వాటిని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తారని వాటిని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తేజాన్ని శారీరిక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు జిల్లా అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు గాట్

మెంబర్ కొల్లా రాంబాబు, సహాయ కోశాధికారి

కట్ల సురేష్, గజ్జల కృష్ణమూర్తి పూర్ణకంటి దాసు, లక్ష్మీనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి ఉపాధ్యాయిని గంగవరం గృహలక్ష్మి కల్వలక్ష్మి సల్మా, ఆఫీస్ సిబ్బంది యాస కృష్ణకుమారి ,సైదా ,వైష్ణవి తదితరులు పాల్గొని మదన్మోహన్ రేపాల పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



వైరా అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో సమీక్ష సమావేశాలు నిర్వహించడానికి పార్టీ బలోపేతానికి బయలుదేరిన జిల్లా ప్రెసిడెంట్ కాన్వాయ్ ని ఈరోజు జెండా ఊపి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ...ఇటీవల కాలంలో హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. దాంట్లో ముఖ్య ఉద్దేశం ఏంటంటే ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో మండల కేంద్రాలలో మొత్తం పార్టీ క్యాడర్ను పిలిచి రేపు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమీక్ష సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అందించే విధానం గురించి అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధిని గత పదివేల పరిపాలల్లో బిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో వివరించి రేపు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఏఐసిసి మల్లికార్జున ఖర్గే వివరించమని చెప్పడం జరిగింది దాంట్లో భాగంగానే మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వారు ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో తిరిగి సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. వారు ఈ యొక్క స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం ను ప్రారంభించిన తరుణం రేపు ఈ జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే లక్ష్యంగా మా ఎమ్మెల్యేల సహకారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల వారి సూచన మేరకు పార్టీ బలోపేతం కొరకు మేమంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి మెంబర్ వడ్డే నారాయణరావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, అదే జిల్లా విధంగా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, వెజెండ్ల సాయి, నాయకులు బోళ్ళ గంగారావు, జెర్రిపోతుల అంజని, పమ్మి అశోక్, పణితి శ్రీను, వీరంశెట్టి సీతారాములు, దర్నా రాజశేఖర్, రంగ జనార్ధన్, తెళ్ళురి వీరయ్య, పెద్దపోలు లక్ష్మయ్య, తోటకూర గోపి, నారపోగు రవి, తదితరులు పాల్గొన్నారు.

# కడియం బాటలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి కుమార్





జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 08: ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాటలో నడిచేందుకు పూనుకున్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొనాసి క్రాంతి కుమార్... కడియం పుట్టిన రోజు సందర్భంగా ఆయన స్వగ్రామమైన మండేలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తన సొంత డబ్బులతో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఎన్నో రోజుల నుండి మూసిపోయిన బోరు బావిని మంగళవారం రిబోరింగ్ తో పాటు సుమారు రెండు వందల అడుగుల లోతు వరకు ప్రెషర్ పంప్ చేయించారు. దీంతో విద్యార్థుల తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లబించినట్టయింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడ తూ కడియం శ్రీహరికి ఇష్టమయిన నీరు-విద్యా అనే అంశాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని బోరు బావి ప్రెషర్ పంప్ చేయించడం సంతోషంగా ఉందని అన్నారు. కడియం శ్రీహరి నాయకత్వంలో యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడు విద్యార్థులతో పాటు యువత అభ్యున్నతి కోసం పాటుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఉత్తపు ఉమారాణిసత్యనారయణ ద్యాగల రాజశేఖర్, లక్ష్మణ్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

# జనగాం ఎమ్మెల్యేను పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జులై 08:**

ఇటీవల శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని, రఘునాథపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ జిట్టెవీరస్వామియాదవ్, నాయకులు బాల్నె రాజయ్య ,బండమీది వెంకన్న ,శాగ రాజు,నక్క సుదర్శనం తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలం సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖలకు అప్రమత్తం చేసిన తాసిల్దార్ దిరాజ్ కుమార్



**ఓదెల/ పెద్దపల్లి జూలై 08(అక్షరం న్యూస్)**

వర్షాకాలం సందర్భంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు స్థానిక తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో భారీ వర్షాలు వస్తున్నాయని సమాచారంతో అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ ఇరిగేషన్ మరియు విద్యాశాఖ పంచాయతీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు గ్రామాలలో ఉన్న చెరువులను పర్యవేక్షిస్తూ చెరువు మత్తడి పరిస్థితులు ఎలా ఉన్నాయి చెరువుల స్థితిగతులు ఎలా ఉన్నాయని విషయం పూర్తిగా సమీక్షించాలని అన్నారు అదేవిధంగా వివిధ రవాణా రోడ్డు మార్గాలలో వరద ప్రభావం ఉన్న ప్రదేశాలను గుర్తించి అప్రమత్తం చేయాలని అన్నారు అదేవిధంగా విద్యాశాఖ అధికారులకు ఆదేశిస్తూ భారీ వర్షాలు కారణంగా వివిధ గ్రామాలలో పాఠశాలలను సందర్శిస్తూ శిథిలవస్థలో ఉన్న పాఠశాలలను విద్యార్థులను దూరంగా ఉంచాలని దాన్ని తొలగించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అదేవిధంగా పంచాయతీ అధికారులకు ఆదేశిస్తూ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని తొలగించేందుకు ఆదేశాలు జారీ చేయాలని ఆ భవనాల్లో నివసిస్తున్న వ్యక్తులను వేరే ప్రదేశాలకు తరలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు భారీ వర్షాల కారణంగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నందున ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేస్తూ అందుబాటులో ఉంటూ రైతులను ప్రజలను చైతన్య పరచాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ తిరుపతి ఎంఈఓ వై రమేష్ ఇరిగేషన్ ఏఈ దేవ రాజ్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఉండ్రు శ్యాంబాబు దంపతుల సేవ కార్యక్రమాలు బేష్..




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ వైరా (అక్షరంన్యూస్)**

ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం ఎంతో అభినందనీయమని లయన్ పాస్ట్ గవర్నర్

డాక్టర్ మురళీకృష్ణ అన్నారు ,మంగళవారం లయన్ ఐ కేర్ హాస్పిటల్ నందు శ్యాంబాబు పుట్టినరోజు సందర్భంగా జర్నలిస్ట్ మిత్రులతో కలిసి లయన్ సభ్యులు కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా పలువురు శ్యాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ ఐ కేర్ ద్వారా ఎంతో మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని నిత్యం ఉండరు శ్యాంబాబు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారని ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి కృష్ణార్జునరావు, ఏపూరి రాజారావు, గొల్లమండల విజయ్ ,రేచర్ల నాగరాజు, అక్కిశెట్టి రవితేజ, ఏడు నూతల బుచ్చి రామారావు, గొల్లమండల బాబు, నూకల ప్రసాద్ ,లగడపాటి ప్రభాకర్ రావు ,మిట్టపల్లి సత్యంబాబు, చింతోజి నాగేశ్వరావు, పెనుగొండ ఉపేందర్,మచ్చ రామారావు , జావ్వాజి నాగరాజు,జాలా పుల్లారావు,తోటకూర శ్రీకాంత్ నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టి అన్నపూర్ణమ్మ మృతి .. మాజీ ఎంపీ నామ సంతాపం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : చింతకాని మండలం, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు

శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఇట్టి విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నపూర్ణమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. అన్నపూర్ణమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని నామ పేర్కొన్నారు.

# జనం గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన మహానాయకుడు డా. వైస్. రాజశేఖరరెడ్డి..





**జయంతి కార్యక్రమం లో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)**

రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించి జనం గుండెల్లో మహా నేతగా, చిరస్థాయిగా ఒక దేవుడిగా, పేద ప్రజల పెన్నిధిగా నిలిచిపోయిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వేడుకలు మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా పండితాపురం బస్టాండ్ సెంటర్ లోఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం ను శుభ్రపరచి, కొత్తగా రంగులు వేయించి అలంకరణ చేయడం జరిగింది. మంగళవారం జరిగిన జయంతి సందర్భంగా మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య స్వీట్లు పంచారు .

ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలం స్వర్ణ యుగము గా నిలిచిపోయిందని, వారు ప్రవేశపెట్టిన పథకాలు దేశ చరిత్రలో అంతకుముందు ఎవరు ప్రారంభించలేదని, 108 104, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్తు రూపాయికి కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, జల యజ్ఞం కార్యక్రమంలో 86 ప్రాజెక్టుల నిర్మాణం లాంటి సంక్షేమ పథకాలు ఈ దేశానికి స్ఫూర్తిగా నిలిచిపోయాయని, ఆ పథకాలను దేశమంతటా కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కొనసాగించడం జరిగిందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. 2003 వరకు వరుస ఓటములతో ఉన్న కాంగ్రెస్ పార్టీని నట్ట నడిమి ఎండను సైతం లెక్కచేయకుండా దాదాపు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, కరువు తో అల్లాడుతున్న ప్రజలను, నిరుద్యోగ వ్యవస్థను, విద్యుత్ సమస్యతో అల్లాడుతున్న రైతులను,

డబ్బులు లేక ఉన్నత చదువు చదవలేని విద్యార్థులను, ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలను చూసి చలించి పోయిన ఆ మహానుభావుడు కాంగ్రెస్ పార్టీకి తాను ఒక్కడే అంతా అయి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కేంద్రంలో, వరుసగా రెండుసార్లు గెలిపించి ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అధికారంలోకి వచ్చిన

తక్షణమే రైతులకు ఉచిత విద్యుత్తు ఫైల్ పై సంతకం పెట్టిన జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. వైయస్సార్ పాలన కు ముందు ఏడు సంవత్సరాల పాటు వర్షాలు లేక కరువు కాటకాలతో అల్లాడిపోయిన మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజన్న కాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు కూలీలు సంతోషంగా జీవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మద్దినేనిబాలగోపాల్, దొడ్డ శ్రీనివాస్, భూక్యా నాగేంద్రబాబు పాడిబ%శీ%డ్ల ప్రసాదు, చల్ల మల్లయ్య ఎస్కే రబ్బానీ పాషా జక్కంపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య మొగిలి శ్రీను గుగులోత్ రవి, మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య జలగం శ్రీను, రాయల నాగ శంకర్ గుగులోత్ కిషన్ కొమ్మినేని అప్పారావు, బండి ఎల్లయ్య, బి దాన్య, గుగులోత్ కిషన్, హరిదాసు బొగ్గరపు రామచంద్రయ్య, బండి నాగేశ్వరరావు మరియు తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టుపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు

విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళ తుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

# స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత !

తిరుమల,జూలై8: కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి




## డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

### రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?




ముంబయి,జూలై8: అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ. 85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్చగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ. 85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

## రిజర్వాయర్లకు చేరని వాననీరు

### చేపపిల్లల పంపిణీ పథకంపై ఆశ మత్స్యకారుల ఎదురుచూపు

ఆదిలాబాద్,జూలై8: ఈ యేడు జిల్లాలో సాధారణ వర్షపాతమే కనిపిస్తుంది. వానాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచి పోయిన అంతంత మాత్రంగానే వర్షపాతం నమోదైంది. దీంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి స్వల్పంగానే వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో చేప పిల్లలను వదలడం సాధ్యపడదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు కనిపించడం లేదు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవక పోవడంతో ఆశించిన స్థాయిలో వరదనీరు రావడం లేదు. భారీ వర్షాలు కురుస్తే కానీ ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఈ ఏడు ఇప్పటి వరకు మోస్తారు స్థాయిలోనే వర్షాలు కురుస్తున్న భారీ వర్షాల జాడ

కనిపించడం లేదు. బిఆర్‌ఎస్ హయాంలో ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఏటా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసినా పెద్దగా ఫలితం కానరాలేదు. ఈ ఏడాది కూడా చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులు పంపిణీ చేస్తారా లేదా అన్న అనుమనాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 68 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో మత్స్యశాఖ పరిధిలో 62 చెరువులు, గ్రామ పంచాయతీ పరిధిలో 220, మరో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. చెరువులు, కుంటల్లో 35-40మి.మీ. సైజు రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో 80-100 మి.మీ. సైజు చేప పిల్లలను వదలనున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసారు. మొత్తం 68 సొసైటీల పరిధిలో 4230 మంది మత్స్యకార్మికులు ఉన్నారు. పెంచిన చేపలను మార్కెట్‌కు తరలించి విక్రయించేం

దుకు కార్మికులకు వాహనాలు, వలలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించింది. అయితే ఈ వ్యవహారంలో అంతా అవినీతి చోటుచేసుకుందన్న విమర్శలు ఉన్నాయి. దీంతో ఈ ఏడాది కూడా చేప పిల్లలను వదిలేందుకు అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటనా చేయయలేదని అంటున్నారు. వర్షాలు సంమృద్ధిగా కురిస్తే మరిన్ని చెరువులు, కుంటలలో చేప పిల్లలను పెంచాలని మత్స్యకారులు భావిస్తున్నారు. స్థానికంగా మంచి డిమాండ్ ఉన్న కట్ల, రోకు, బొచ్చ, బంగారుతీగ లాంటి చేప పిల్లలను సరఫరా చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో చేపల మార్కెట్‌ను నిర్మించేందుకు స్థలాలను గుర్తించి ఇస్తామని గత సర్కార్ ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. జిల్లాలో అందుబాటులో ఉన్న రిజర్వాయర్, ప్రాజెక్టులలో రొయ్యల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టిని సారిస్తే ఉపాధి పురుగుతుందని అంటున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు, చిక్‌మాన్ ప్రాజెక్టులలో చేప పిల్లల పెంపకంతో పాటుయ్యాల పెంపకంపై దృష్టి సారించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో ఏడాదంతా సరిపడా నీటి నిల్వలు ఉండే అవకాశం ఉండడంతో రోయ్యల పెంపకానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే మార్కెట్‌లో రొయ్యలకు మంచి డిమాండ్ కూడా ఉండడమే వీటి పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు. రొయ్యల పెంపకంతో మత్స్య కార్మికులకు 3 కాలాల పాటు ఉపాధి దొరకడంతో పాటు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. కానీ చేపలు పెంచే రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో రొయ్యలను పెంచితే సరైన దిగుబడులు రావని మత్స్యకార్మికులు పేర్కొంటున్నారు.



## ఘనంగా ఇందిర మహిళా శక్తి సంబరాలు



**ఓదెల/ పెద్దపల్లి జులై 08 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య ఐకెపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి డిపిఎం సంజీవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా రుణబీమా వర్తింప చేస్తుందన్నారు ఇంద్ర మహిళ శక్తి సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటుకు సమయం చేస్తున్నారని అదేవిధంగా మహిళా సంఘాలకు చేపల పెంపకం పెరటి కోట్లు పెంపకం పాల డైరీ ఏర్పాట్లు మహిళను ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలలు ఇన్సూరెన్సులు పెట్రోల్ బంకులు సోలార్ ప్లాంట్లు సంస్థ గత నిర్మాణం మార్కెట్ సెంటర్లు నిర్వహణ కు మహిళలను చైతన్య పరచడానికి శిక్షణలు ఇచ్చి మహిళలను చైతన్యం చేశారని అన్నారు , ఈ కార్యక్రమంలో డిపిఎం సంజీవ్, ఏపీఎం లతా మంగేశ్వరి ,మండల సమైక్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి,అకౌంటెంట్ భవాని,ఆపరేటర్ పవన్ కుమార్, అటెండర్ రామయ్యలతోపాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు వివో ఏలు పాల్గొనడం జరిగింది.

## జననేత కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 08:**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం కాం గ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాట్లాడుతూ స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి అన్నారు, నియోజవర్గ అభివృద్ధి కోసం 800 కోట్ల రూపాయలు వెచ్చించి, రాష్ట్రంలోనే పైలెట్ నియోజవర్గం గా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు కార్యక్రమంలో మసాన్ ప ల్లి లింగాజీ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొనాసి క్రాంతి కుమార్. బొల్లం అజయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ మేకల నరేందర్. గాదె మహేందర్ రెడ్డి, ఎండి. బాషు మియా, పర్శ సిద్దేశ్, తోటకూరి రమేష్ లోనే శ్రావణ్ కుమార్, నామాల బుచ్చయ్య, కావటి భాస్కర్, కడారి రవి. ఇబ్రహీం పాష, గొరిగె రవి, మహ్మద్ అబ్బాస్ మియా, రాపోలు రామ్మూర్తి, మంద రమేష్, రంగోజు ఈశ్వరయ్య నీలం యువరాజ్, కొలిపాక మల్లేష్, కుమార్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ పట్టణ గౌడ మహిళా శక్తి ఆధ్వర్యంలో ఆషాఢమాసం గోరింటాకు సంబరాలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి పట్టణ గౌడ మహిళా శక్తి ఆధ్వర్యంలో ఆషాఢమాసం గోరింటాకు సంబరాలు మంగళవారం సాంప్రదాయంగా జరుపుకున్నారు. గోరింటాకు చెట్టును, అమ్మావారి విగ్రహం ప్రక్కన అలంకరించుకొని పూజించి గోరింటాకుతో చేతులకు, కాళ్లకు పెట్టుకుని ఆనందంగా ఆడుతూ పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో మాచిడి శారద గౌడ్, తిరుమల అనురాధ గౌడ్ ,బందారపు సంధ్యా రాణి గౌడ్,బందారపు సుజాత గౌడ్, బొడిగె స్వప్న ప్రియా గౌడ్,మాచిడి వినూషా గౌడ్, చట్ల రమాదేవి గౌడ్, తాదూరి శోభా గౌడ్,పొన్నం సుమలత గౌడ్, నాగుల సావిత్రి గౌడ్, మూల జయ గౌడ్, బుర్ర వనజా గౌడ్, రంగు శ్యామలా గౌడ్, ఏం డాక్టర్.అనుశ్రీ గౌడ్ పాల్గొన్నారు.

## కృష్ణానగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

ఎన్ టి పి సి కృష్ణ నగర్ ప్రధాన రహదారి నాలుగో డివిజన్లోని ముఖ్యమైన రోడ్ల విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ రోడ్డు వెడల్పు పనులు విస్తరణ పనులు ప్రారంభం రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత మునిసిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా అసంపూర్తిగా వదిలేసిన కృష్ణ నగర్ ప్రధాన రహదారిని 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు దృష్టికి తీసుకెళ్లడంతో అసంపూర్తిగా రోడ్డు మధ్యలో వదిలేసి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కరంగా తయారైన రోడ్డు ను పూర్తి చేయడానికి ఆదేశాలు ఇచ్చి మంగళవారం ప్రారంభించారు. ఈ పనులు ప్రారంభం కావడంతో సానికులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కృషిని అభినందిస్తున్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

### గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఫ్రీ ఇసుక అందిస్తున్నాం. -ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు.





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జులై 8, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలంలోని కందునూరిపల్లి, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి, చిన్న కాల్వల గ్రామాల్లో మంగళవారం రోజు శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు సి.సి రోడ్లు, డ్రైనేజీలు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల తో పాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి వై.ఎస్,రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని, ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా కందునూరి పల్లి గ్రామంలో 56 లక్షల రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీలు నారాయణపూర్ గ్రామంలో 37 లక్షల 50 వేల సిసి రోడ్ డ్రైనేజీలు 25 ఇందిరమ్మ గృహాల మంజూరు కొదురుపాక గ్రామంలో 55 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ దేవునిపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్ బోర్ వెల్ నిర్మాణాలు చేపట్టామని, అర్హులైన వారందరికి రేషన్ కార్డును అందిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా నిరు పేదలందరికీ సన్న బియ్యం అందించి పేదల కు అండగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఫ్రీ బస్సు, రైతు భరోసాను,సన్న వడ్లకు బోనస్,తో పాటు రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు, అతి చౌకగా ఇసుకను ఇచ్చిన ఘనత తమదేనని తెలిపారు.రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ. దివ్యదర్శన్, పంచాయతీ రాజ్ ఏ.ఈ. సచిన్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు,కల్లేపెల్లి జానీ, దానాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల తిరుపతి, అన్నమనేని మాధవ రావు, మండల రమేష్, అన్నమనేని కొండల్ రావు, సాగర్ రావు, వేగోళం అబ్బాయి గౌడ్, ఆకుల రాములు, ఆమిరిశెట్టి రాజలింగం,భూషణవేణి అభినయ్ గౌడ్, జుపెల్లి తిరుమల్ రావు, ఎనగంద్దుల నారాయణ, భూషణవేణి రాజ గౌడ్, శ్రీనివాస్, పోలవేని కుమార్, అట్లా కుమార్,ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొన్ని కార్మిక సంఘాలు జూలై9వ తేదీన తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

### విధులకు హాజరు కండి - లక్ష్య సాధనలో సహకరించండి- డైరక్టర్(పి-పి) శ్రీ కే.వెంకటేశ్వర్లు మరియు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై9వ తేదీన దేశ వ్యాప్తముగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ కుండా చర్యలను తీసుకోవాలని డైరక్టర్(పి%డ%పి) కే.వెంకటేశ్వర్లు మరియు డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా డైరక్టర్(పి%డ%పి) శ్రీ కే.వెంకటేశ్వర్లు మరియు డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గార్లు సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు అని తెలిపారు.ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మనం ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.76 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.13.07కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1 వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం. ఈ ఆర్థిక సంవత్సర(2025-26) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జూలై 1వ తేదీ వరకు 22.4 % మాత్రమే ఉత్పత్తి సాధించాం అని తెలిపారు. కావున జులై 9వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2025-26 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సందర్భముగా విజ్ఞప్తి చేశారు.అనంతరం అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ చర్యలను తీసుకోవాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డైరక్టర్(పి%డ%పి) శ్రీ కే.వెంకటేశ్వర్లు మరియు డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గార్ల తో పాటు జీఎం(పర్సనల్) ఐఆర్ %డ%పిఎం శ్రీమతి కవిత నాయుడు, జీఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మినారాయణ, అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లు, డిజిఎం (ఐఆర్ వింగ్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, ఎస్ఓ టు జిఎం సెక్యూరిటీ జే. వేణు మాధవ్సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్ పాల్గొన్నారు.

## పాదయాత్ర ద్వారా లక్షలాది కిలోమీటర్లు నడిచి ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైఎస్

### - కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం - ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 08 అక్షరం న్యూస్:**

పాదయాత్ర ద్వారా లక్షలాది కిలోమీటర్లు నడిచి ప్రజల గుండెల్లో నిలిచి కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి అయిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సెంటినరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రిగా ఎన్నికై ప్రజలకు అండగా నిలిచారు.రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యానికి “ఆరోగ్యశ్రీ” వంటి వినూత్న పథకాలు ప్రారంభించిన గొప్ప నేత అని కొనియాడారు. పేదల పక్షపాతిగా ప్రజల ప్రేమను పొందారు.ఆయన గుండె తాకే ప్రసంగాలు, నడక ద్వారా ప్రజల మనస్సులను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో తోట చంద్రయ్య జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీలు అరెల్లి దేవక్కా కొమురయ్య గౌడ్, నీరజ తులసిరామ్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు మైదం భారతి వరప్రసాద్, ఎల్లె రాంమూర్తి ,మాజీ ఎంపీటీసీలు ముస్త్యాల శ్రీనివాస్, తీగల సమ్మయ్య ,బాబురావు మాజీ సర్పంచ్ ,బండారి సదానందం బీసీ సెల్ మండల అధ్యక్షులు, మోత్కురి అవినాష్ గౌడ్ రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, దాసరి శివ, లక్ష్మణ్, చందు లాల్,పెరిమల్ల ప్రసాద్, శ్రీనివాస్, బంకు మల్లేష్ మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# సొంతూరు పై మమకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పెన్సిల్ పంపిణీ

## -గత నాలుగు యేండ్లుగా ప్రతి ఏడాది బుక్కులతోపాటు ఇతర సామాగ్రి పంపిణీ.



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 08 అక్షరం న్యూస్:** కల్వచర్లలోని మారుతినగర్ వాస్తవ్యులు కీర్తిశేషులు సౌమిత్రి నారాయణచార్యులు, విశ్రాంత ప్రభుత్వపాఠశాల ప్రధానాచార్యులు, పంచాంగ, వాస్తు సిద్ధాంతి స్మారకార్థం వారి కుమారులు హైదరాబాద్ చిలుకలగూడ కట్టామైసమ్మ-పోచమ్మ ఆలయ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమలాచార్యులు కల్వచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఆరు బుక్కులు, రెండు పెన్నులు చొప్పున 600 నోటుబుక్కులు, ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థికి మూడు బుక్కులు చొప్పున 200 బుక్కులు మొత్తం 800 బుక్కులు 200 పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతశ్రేణిలో ఉతీర్ణులవ్వాలని, పోయినసారి లాగానే పదిలో ఉత్తీర్ణులైన మొదటి ముగ్గురికి ఐదువేలు, మూడు వేలు, రెండు వేలు నగతి బహుమతిగా స్వాతంత్ర దినోత్సవం రోజున అందజేస్తానని తెలియజేశారు. వారు అందజేసిన నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిల్లను ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి దేవళ్ళ వనజ, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుంట వెంకటేశం, గుండేటి సత్యానారాయణ, మల్లారం శంకర్, ఆడెపు రవి, పిఈటి దేవేందర్ ల ద్వారా విద్యార్థిని, విద్యార్థులు పంపిణీ చేశారు.

# జూనియర్ కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జులై 8, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం రోజు ఇంటర్మీడియట్ అకడమిక్ మానిటరింగ్ కమిషనర్ నియమించిన పరిశీలకులు రమణారావు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల కళాశాల మానేసిన విద్యార్థులను గుర్తించి వారు మళ్ళీ హాజరయ్యేలా చొరవ చూపాలని కోరారు. అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలని, విద్యార్థుల సంఖ్య పెంపు, డ్రాప్ అవుట్స్ తగ్గింపునకు, నాణ్యమైన విద్యను అందించాలని పలు సూచనలు చేశారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారినీ దాసరి కల్పన మాట్లాడుతూ అడ్మిషన్ల పెంపులో అధ్యాపకులు ప్రిన్సిపాళ్ళ కృషిని అభినందిస్తూ, గడువులోపల మరిన్ని అడ్మిషన్లకు కృషి చేయాలని కోరారు.అనంతరం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సుల్తానాబాద్ కళాశాల అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఆయా కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య, వసతులు తదితర అంశాలను చర్చించి, సమీక్షించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం సుల్తానాబాద్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జీ.శ్రీధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి బిళ్లపాటి రవీందర్





**వికారాబాద్, జులై 08(అక్షరం ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం గ్రామస్తుల సహకారం ఎంతగానో అవసరమని నస్కల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు స్వర్ణ కుమారి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకుపూర్వ విద్యార్థులు బిళ్లపాటి శ్రీనివాస్,రవీందర్ లు టై ,బెల్ట్ లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు ఎం.రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తాను చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహకారం అందించాలనే ఆలోచన అందరిలో రావాలని,దాని ద్వారా ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తాయని చెప్పారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్ లు అందించిన రవీందర్,శ్రీనివాస్ ను అభినందించారు.టై, బెల్టులు అందించడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఇలాంటి సేవలు మున్ముందు చేయాలని వారిని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుంది

### గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్





**శేరిలింగంపల్లి జులై 8 అక్షరం ప్రతినిధి**

శేర్లింగంపల్లి మండలం బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు. కూల్చి వేతలు జరిగిన ప్రాంతంలో పర్యటన చేశారు, గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు, కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి మాది అని కోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెల్ని కూల్చియడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్ధాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయపడాల్సిన పని లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ తోటి, రెవెన్యూ మంత్రి తోటి, ముఖ్యమంత్రి తోటి ఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు. పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలోనే నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి. శోభన్, నాయకులు, జగదీష్, కృష్ణ, శ్రీనివాస్, వరుణ్, అతిక్ అహ్మద్, కృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘ టిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్లు జూలై 9న తలపెట్టిన జాతీయ సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సిపిఎం నాయకులు ఎం రామాచారి తెలిపారు.. కార్మికులు పోరాడి సాధించుకున్న కారం చట్టాల్ని రద్దుచేసి యజమాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకోవచ్చి కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నది. అంతేకాకుండా ప్రభుత్వంగ సంస్థలని బడా పెట్టుబడు దారులకు కట్టబెడుతున్నది. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని తదితర డిమాండ్లతో చేపట్టిన సమ్మెలో అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని, దేశభక్తి యుత సమ్మెకు పార్టీ శ్రేణులు ప్రజలు సంఘీభావం తెలుపాలనిఆయన కోరారు

# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల మెరుపు దాడి



**హుస్నాబాద్/సిద్దిపేట జులై08(అక్షరం న్యూస్)**

పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల మెరుపు దాడి చేశారు.హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేంద్ర నగర్ గ్రామ వడ్లూరి లక్ష్మణ్ పశువుల కొట్టంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 43,099/- వేల రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 9 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.పేకాట ఆడిన వారిలో దొంతరవేణి ఐలయ్య తండ్రి కొమరయ్య, బొర్రా శ్రీనివాస్ తండ్రి రాజయ్య, చెన్నూరి శ్రీనివాస్ తండ్రి మల్లేశం, కుట్లు రాజయ్య తండ్రి మల్లయ్య, బసవేణి సాగర్ తండ్రి బాలయ్య, ఐపాక శ్రీనివాస్ తండ్రి రాజయ్య,పత్రీ మహేందర్ తండ్రి సోమయ్య, మహమ్మద్ షబ్బీర్ తండ్రి అఫ్జల్ మియా,వంటడుపాల వెంకటస్వామి తండ్రి రాజయ్య, తూర్పాటి అనిల్ తండ్రి వెంకటయ్య, వడ్లురి లక్ష్మణ్ తండ్రి వెంకటనారాయణ నివాసం పొట్లపల్లి (పశువుల కొట్టం యజమాని) లు ఉన్నారు.

# విజయవంతంగా లాప్రో స్కోపిక్, ల్యాపారాటమీ సర్జరీ

## -వైద్య సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై - 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించిన వైద్య బృందాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉండడము వల్ల కరీంనగర్ లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిటై ఇ.ఆర్.సి.పి, స్టేటింగ్ చేయించుకుంది. ఈమె తీవ్రమైన గ్లాడ్ బ్లాడర్ ఇన్ఫెక్షన్ పాంక్రియస్ ఇన్ఫెక్షన్ లతో బాధ పడుతూ. మూడు రోజుల క్రితం డా. కె. శ్రీధర్ గారిని సంప్రదించగా, వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకున్నారు. నేడు సదరు మహిళకు జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో లాప్ సర్జన్ డా. శ్రీకాంత్, జనరల్ సర్జరీ డా . సాయి ప్రసాద్, మత్తు వైద్యులు డా. కృష్ణవేణి, డా. స్వాతి విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించారు. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 35 సంవత్సరాల ఒక మహిళ ఉదయం ఓ పి లో తీవ్రమైన కడుపు నొప్పితో రాగా వెంటనే స్కానింగ్ చేస్తే గర్భ సంచి పక్కకు వున్నా అండాశయము మెలిక పడి గ్యాగ్రినుగా మారడం జరిగింది. ఇదే మహిళకు కడుపులో ఒక్క లీటర్ వరకు రక్త స్రావము జరిగినది. వెంటనే స్పందిచిన వైద్యులు డా. స్రవంతి, గైనకలజిస్ట్, డా. సౌరయ్య, మత్తు వైద్యులు మరియు డా. కె. శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ సర్జరీ నిర్వహించి చెడిపోయిన భాగాన్ని తొలగించడము జరిగింది. ఎమర్జెన్సీ లో స్పందించి ఈ సర్జరీ చేయడం వల్ల ఆ మహిళకు ప్రాణాపాయ ముప్పు తప్పింది .జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలు ఉపయోగించు కోగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు

# బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన ప్రగతి విద్యార్థిని మౌటం కీర్తన

## - అభినందనలు తెలిపిన కరస్పాండెంట్ అబ్బా కేశవరెడ్డి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 08 అక్షరం న్యూస్:**

రామగిరి మండల కేంద్రంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన మౌటం కీర్తన డి/ఓ ఇసాక్ 2025 - 26 సంవత్సరానికి గాను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బా కేశవరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని , త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన కీర్తనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కీర్తనను అభినందించారు.

# గాండ్ల యువతకి గానుగ వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

## గానుగ వేదిక నాయకులు డాక్టర్ లెక్కల నాగేష్.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కార్మిక ఉపాధి శిక్షణ పరిశ్రమల గనుల శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి గానుగ వేదిక, గాండ్ల తేలికుల దేవ తిలకుల యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ లెక్కల నగేష్. సత్కరించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూఆధునిక యంత్రాల రాకతో గానుగ ద్వారా నూనె తీసే వృత్తి కనుమరుగైందని గానుగ పరిరక్షించాలని, గాండ్ల కులస్తుల లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి సబ్సిడీ ద్వారా గానుగలు అందించాలని, గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ సానుకూలంగా స్పందిస్తూ గానుగ వృత్తి కాపాడుటకు సహకరిస్తానని రాష్ట్ర ప్రభుత్వ%శీ% కులవృత్తులను కాపాడుతుందని అన్నారు.

# వర్షాకాలంలో అంత వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రస్తుతం ఉన్న వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ప్రజలకు సూచించారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థలో నూతనంగా విలీనమైన ఎల్కలపల్లి గేట్ ప్రాంత%శీ%లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు రామగుండం నగర పాలక సంస్థ చేస్తున్న స్ప్రే , ఫాగింగ్ , ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలు కూడా దోమ తెరలు వాడడం , కిటికీలకు జాలీలు అమర్చుకోవడం చేయాలని అన్నారు. ఆ తరువాత శివాజీ నగర్ కూరగాయల మార్కెట్ లోని మరుగు దొడ్డి నిర్వహణను పరిశీలించారు. గాంధీ చౌరస్తా నుండి రామాలయం రోడ్డులో వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. రీగల్ షూ మార్ట్ రోడ్డులో వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి పథకం ప్రయోజనాలను వివరించారు. గంగా నగర్ లోని రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న వాల్ ఆర్ట్ పరిశీలించారు. అనంతరం పి కె రామయ్య కాలనీ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు . ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , కుమార స్వామి హెల్త్ అసిస్టెంట్ సంపత్ వార్డు అధికారులు సాయి , గంగయ్య , శ్రీనివాస్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత , శమంత , ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలి

**- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జులై 8, అక్షరం న్యూస్.**

మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. 3వ వార్డు లో తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని, రోడ్లపై మురుగు కాలువల్లో చెత్తను , ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని వార్డు ప్రజలను కోరారు. అనంతరం మెయిన్ రోడ్ శ్రీరాంపూర్ రోడ్లని పరిశీలించి చెత్తని ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు.

## వైరా మున్సిపాలిటీ 13 వ వార్డులో నిన్న జరిగిన మొహరం వేడుకలకు పాల్గొన్న ..

కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ వైరా (అక్షరంన్యూస్)

మొహరం వేడుకలు చివరి రోజు అయిన సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలను భక్తులు మరియు నాయకులు 13వ వార్డులో ఉన్న పీరీల సావిడి నందు పాల్గొని. కర్బలా మైదానంలో. జరిగినటువంటి న్యాయం కోసం ధర్మం కోసం పోరాడి నా హసేన్ హుసేన్ వీరమరణం పొందిన విషయం స్మరించుకుంటూ మొహరం వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పాలేటి నరసింహారావు దార్ల శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులకు సయ్యద్ అన్వర్ మరియు కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలు వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అన్వర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొహరం కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా బిజెపి



పెద్దపల్లి టౌన్ జూలై 08 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి తెలివి లేని శక్తిగా అవతరించబోతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టముక్కల సురేష్ రెడ్డి ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావును మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సురేష్ రెడ్డి ఆయనతో కాసేపు చర్చించారు పెద్దపల్లి జిల్లాలో పార్టీ పటిష్టతకు బలోపేతానికి కృషి చేస్తామని సురేష్ రెడ్డి రామచంద్రరావు తో వివరించినట్లు తెలిపారు

## నేటి సమ్మెకు మద్దతుగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయడానికి కార్మికుల భవిష్యత్తును అంధకారంలో చేసినటువంటి నాలుగు కోడ్లను రద్దు చేయడం కోసమై ఈనెల 9న ప్రవేశపెట్టిన బంధు పిలుపుకు మద్దతుగా గోదావరిఖనిలోని జిఎం కార్యాలయం నుండి తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు .బస్టాండు, లక్ష్మీ నగర్, విట్టల్ నగర్ పాయింట్ లైన్ ఈ బజారు లక్ష్మీ నగర్ నుంచి తీసుకుంటూ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. సమ్మెకు మద్దతుగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం గోదావరిఖని చౌరస్తాలో నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం ఈ సింగరేణి యూనిట్ నాయకత్వం ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేసుకోవాలి నాలుగోళ్ళు కార్మికుల భవిష్యత్తును అంధకారం చేయకూడదంటూ ఇది రద్దు చేసే అంతవరకు కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మిట్టపల్లి కుమారస్వామి పుట్ట రాజన్న కాష్ఫేట లక్ష్మీనారాయణ వేముల అశోక్ జెవి రాజు మీర్జాన్ ఫయాజ్ బేగ్ బీర్ శేఖర్ రాయపోషం జైపాల్ సింగ్ చంద్రన్న పుట్ట సత్యం ఉదయ్ కుమార్ వీరన్న అంజన్న లతో వివిధ కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడపోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ పత్తి విత్తనాలు

### నకిలీ పత్తి విత్తనాల స్థావరంపై పోలీసులు దాడి ..

### 70 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ : నకిలీ పత్తి విత్తనాల స్థావరంపై మంగళవారం తల్లాడ పోలీసులు దాడి చేశారు. ఎస్సై వెంకటకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 4వ తేదీన పోలీసులు, వ్యవసాయ ఆఫీసర్లు టీం గా ఏర్పడి తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారంతో తనిఖీలు చేసి12 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్ల తోపాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వారిని విచారించగా ఎర్రుపాలెం మండలం కాసారం గ్రామానికి చెందిన బ్రహ్మాజీ, ఏపీ రాష్ట్రం నూజివీడుకు చెందిన సాంబయ్య అనే వ్యక్తులు వద్దనుండి నకిలీ విత్తనాలు తెచ్చి అమ్ముతున్నట్లు తేలింది. ఖమ్మం సిపి సునీల్



దత్ ఆదేశాల మేరకు మంగళవారం ఆ ప్రాంతాల్లో తనిఖీలు చేసి ఒక లక్షా 80వేలు విలువచేసే 65 కేజీల లూజు విత్తనాలు, 450 గ్రాములు బరువు గల 12 ప్యాకెట్లు మొత్తం 70 కేజీల బిజీ 3 పత్తి విత్తనాల తోపాటు ప్యాకింగ్ కవర్లు, మిషన్, కాటాను సీజ్ చేసి స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం ఏడుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నానో యూరియాపై రైతులకు క్షేత్ర ప్రదర్శన..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని అన్నారు గూడెం గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్తుపల్లి వి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించారు. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. అన్ని రకాల పంటలకు నానో యూరియా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు. పంట విత్తిన నెలరోజుల తరువాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తరువాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, ఏఈవో హసీనా, ఇఫ్కో డీలర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ వాసి వొద్నాల శివలింగం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 8 అక్షరం న్యూస్:**



పేదరికం మధ్య పుట్టినా, పట్టుదలతో విద్యారంగంలో గొప్ప విజయాన్ని అందుకున్నారు పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన యువకుడు వొద్నాల శివలింగం కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్ గెలుచుకుని అద్వితీయ ఘనత సాధించారు. 2015- 2017 బ్యాచ్ ఎంకామ్ (ఫైనానేషియల్ అకౌటింగ్ )లో యునివర్సిటీ టాపర్ గా బంగారు పథకంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి సమక్షంలో స్వయంగా అందజేయడం విశేష ఆకర్షణగా నిలిచింది. యూనివర్సిటీ టాపర్ గానిలిచిన శివను సహవిద్యార్థులు అభినందిచారు. కాల్వ శ్రీరాంపూర్ లో ప్రైమరీ చదివి,ఇంటర్ డిగ్రీ హైదరాబాద్లో పూర్తి చేసిన శివ ఎంకామ్ లో స్టేట్ టాపర్ గా రికార్డ్ సృష్టించాడు.

## నానో యూరియాతో రైతులకు అధిక దిగుబడులు..

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య..**

**మండల వ్యవసాయ అధికారి -మయాన్ మంజూ ఖాన్,**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండల పరిధిలోని సోమవారం రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజూ ఖాన్, ఆధ్వర్యంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం లన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువగాను పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందన్నారు. యూరియాతో పోల్చుకుంటే నానో యూరియా పోషక వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అలాగే అన్ని రకాల సూక్ష్మ పోషకాలు మొక్కకి అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. అన్ని రకాల పంటలకు నానో యూరియా స్ప్రే చేసుకోవచ్చని తెలియజేశారు. పంట విత్తిన నెలరోజుల తరువాత నుండి పంట కాలంలో 20,40 రోజుల తరువాత నానో యూరియా స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్, రైతులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూలై 08:**

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే మహిళలకు సిఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తూ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు అన్నారు. నవ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కమ్యూనిటీ హాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు డీఆర్డీవో వసంత హజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లబిస్తుందని, మహిళలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తూ మహిళ సంఘాలకు అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. మహిళలకు ప్రత్యేక క్యాంటీన్లు, బస్సులు, సోలార్ ప్లాంట్లు, గోదాంలు, రైసు మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటూ వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి అవసరమైన శిక్షణలు, ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలకు సిఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పదకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంబన సాదించాలని సూచించారు. జిల్లాలో అత్యధికంగా 1050 సంఘాలకు రూ.2.12 కోట్ల వడ్డీ లేని రుణాలు, మండల సమాఖ్యకు విడియో కాన్ఫరెన్స్ సదుపాయం మ జూరయ్యాయని తెలిపారు. అనంతరం 12 మందికి రూ.38 లక్షల ప్రమాద భీమా చెక్కులు. ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణం కోసం మహిళ సమాఖ్య నుండి రూ.10 వేలు. మహేశ్వరి గ్రామ సంఘం నుండి రూ.5 వేలు, ఓరుగల్లు మహా సమాఖ్య నుండి రూ.10 వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రాజ్ యాదవ్, లింగాల జగదీష్ చంద ర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, కోళ్ల రవి గౌడ్, ఏపీఎం సారయ్య, సీసీలు రీనావతి, సూత్ర సంపత్, ఎల్ల స్వామి, సరోజన, భాగ్యలక్ష్మి, ఉమా, మండల సమాఖ్య అధ్యక్షురాలు వసంత తదితరులు పాల్గొన్నారు

## పరామర్శించిన.. మాజీ జెడ్పిటిసి వంగళ



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, జూలై 8 అక్షరం న్యూస్:**

మండలంలోని ఉషన్నపల్లి, పందిళ్ళ గ్రామాలలో మరణించిన కుటుంబ సభ్యులను మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పరమర్శించారు ఉషన్నపల్లికి చెందిన ముస్కు బుచ్చమ్మ, పందిళ్ళ గ్రామానికి చెందిన, వెలిశాల రాజయ్య మరణించగా విషయం తెలుసుకున్న వంగల వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆయన వెంట మాజీ సర్పంచ్ కొనకటి మల్లారెడ్డి, మాజీఎంపీటీసీ కదురు మానస సతీష్, డైరెక్టర్ ముస్కు తిరుపతి, దర్మల రవి,అనుముల రాజు, ముస్కు మల్లారెడ్డి, ఆవుల రామన్న, ముస్కు సఖిదార్ కొమురయ్య మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఏది నిజం.. క్రెడిట్ కార్డులపై ఈ అపోహలు వద్దు

నగదు అవసరాల్లో క్రెడిట్ కార్డులు కొంత వెసులుబాటును, మరికొంత సౌకర్యాన్నిస్తాయి. అయితే వీటిపై నెలకొన్న కొన్ని అపోహలు.. వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఫలితంగా అవి వారి ఆర్థిక సామర్థ్యాన్నీ దెబ్బతీస్తున్నాయి. నిజానికి డిజిటల్ ఫైనాన్స్ నానాటికీ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో క్రెడిట్ కార్డులపై పేరుకుపోయిన అపోహలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరి నిపుణులు ఏం చెప్తున్నారు?మినిమం పేమెంట్స్‌పై క్రెడిట్ కార్డుపైనున్న బకాయిని పూర్తిగా చెల్లించకుండా మినిమం పేమెంట్స్ లేదా దానిపై వడ్డీలు చెల్లిస్తూపోతే క్రెడిట్ స్కోర్ పెరుగుతుందని చాలామంది అనుకుంటున్నారు. కానీ ఇది అపోహే. ప్రతి నెలా మీ బకాయిలను పూర్తిగా చెల్లించడమే మంచిది. అప్పుడే క్రెడిట్ స్కోర్ పెరగడానికి వీలుంటుంది. కాబట్టి నెలనెలా మీ పూర్తిస్థాయి బకాయి వాయిదాలను చెల్లిస్తూ వడ్డీ చార్జీలకు దూరంగా ఉండండి. దీనివల్ల రుణదాత (బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు)లకు మీ ఆర్థిక క్రమశిక్షణ నచ్చుతుంది. అది అంతిమంగా మీ క్రెడిట్ స్కోర్ పురోగతికి దోహదపడగలదు.పాత కార్డులపై వాడని పాత క్రెడిట్ కార్డులను క్లోజ్ చేసుకోవాలన్నది మంచి ఆలోచనే. అయితే అది మీ క్రెడిట్ స్కోర్‌ని దెబ్బతీసే అవకాశమున్నది. ఎందుకంటే పాత కార్డులను తీసేస్తే మీకు అందుబాటులో ఉండే మొత్తం రుణ పరిమితి తగ్గిపోతుంది. కాబట్టి మీ పాత కార్డులనూ ఉంచుకోండి. ప్రధానంగా వార్షిక చార్జీలు లేకపోతే అస్సలు వాటిని వదులుకోవద్దు. ఒక్కటే కార్డు..అసలు ఒక్క క్రెడిట్ కార్డూ లేకపోవడం కంటే ఒకటైనా ఉండటం త్తమం. అయితే ఒకటికి మించి క్రెడిట్ కార్డులు ఉండటం వల్ల మీ రుణ పరపతికి అవి అద్దం పడుతాయి. రివార్డు పాయింట్లు పెరిగి మీ క్రెడిట్ స్కోర్, అందుబాటులో ఉండే రుణ లభ్యత కూడా పెరుగుతుంది. కనుక రోజువారీ అవసరాలకు, ప్రయాణాలు లేదా రివార్డులకు, తక్కువ అధిక రుణాల కోసం ఇలా వేర్వేరు అవసరాలకు 2-3 క్రెడిట్ కార్డులను మెయింటేన్ చేయండి. రుణ భారం.. క్రెడిట్ కార్డులను దుర్వినియోగం చేస్తేనే రుణ భారం పెరుగుతుంది. నిజానికి సరిగ్గా వాడితే ఇవి శక్తివంతమైన ఆర్థిక సాధనాలే. వడ్డీరహిత రుణాలు, రివార్డులు తదితర ప్రయోజనాలను పొందవచ్చు.కొత్త కార్డులు..క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది అన్నది కూడా పూర్తిగా నిజం కాదు. అయితే అతిగా క్రెడిట్ కార్డుల కోసం ఆరా తీయడం, దరఖాస్తులు చేసుకోవడం మాత్రం ఇబ్బందికరమే. కానీ ఏటా ఒకటి లేదా రెండు విచారణలు క్రెడిట్ కార్డుల కోసం చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌కు దీర్ఘకాలంలో వచ్చే ప్రమాదమేమీ లేదు. పైగా కొత్త కార్డుతో క్రెడిట్ స్కోర్ పెరిగేందుకే ఎక్కువగా అవకాశాలున్నాయి.డెబిట్ కార్డులే ఉత్తమం?.. క్రెడిట్ కార్డుల కంటే డెబిట్ కార్డులే ఉత్తమమన్న అభిప్రాయం చాలామందిలో ఉన్నది. అయితే మీ ఖాతాలో నగదు నిల్వలున్నప్పుడే డెబిట్ కార్డులకు విలువ. కానీ క్రెడిట్ కార్డులతో చేతిలో నగదు లేకున్నా.. కనీస అవసరాలను తీర్చుకునే వెసులుబాటు ఉంటుంది. షాపింగ్‌లు, ఇతర కొనుగోళ్లలో నగదు రాయితీలు, ప్రోత్సాహకాలనూ పొందవచ్చు. అయితే మితిమీరిన ఖర్చులు చేస్తే మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఖాయం. కాబట్టి వివేకంతో వ్యవహరించాలి.

# బిజినెస్

## గ్లోబల్ వార్మింగ్‌తో ప్రపంచం ఓ పూట భోజనం మానేయాల్సిందే..!



ప్రపంచవ్యాప్తంగా వాతావరణం వేడెక్కుతున్నది. ఇది కేవలం వాతావరణ సంక్షోభం మాత్రమే కాకుండా మానవ ఆహార సంక్షోభానికి దారి తీస్తుందని తాజా అధ్యయనం హెచ్చరికలు చేస్తున్నది. ప్రపంచ ఉష్ణోగ్రతలు ఒక్క డిగ్రీ సెల్సియస్ పెరిగినా.. ఒక్కో వ్యక్తికి ప్రతిరోజూ లభించే ఆహారంలో సగటున 120 క్యాలరీలు తగ్గిపోతాయట. ఇది మన రోజువారీ ఆహార వినియోగంలో సుమారు 4.4శాతం తక్కువ. ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్ 'నేచర్'లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం.. శతాబ్దం చివరినాటికి ప్రధాన పంటల నుంచి వచ్చే క్యాలరీల పరంగా 24 శాతం వరకు తగ్గిపోవచ్చని హెచ్చరిస్తున్నది. ఇది ఇప్పటికే ఆకలితో బాధపడుతున్న కోట్లాది మంది ప్రజల పరిస్థితిని మరింత దయనీయంగా మార్చనున్నదని నివేదిక ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

ప్రతి ఒక్కరికీ హెచ్చరికే.. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీతో సహా ప్రపంచంలోనే ప్రఖ్యాత సంస్థలుకలిసి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. అధ్యయనం ప్రధాన పరిశోధకుడు ప్రొఫెసర్ సోలమన్ హ్సియాంగ్ మాట్లాడుతూ.. 'ఉష్ణోగ్రత మూడు డిగ్రీలు పెరిగితే.. ప్రపంచం మొత్తం ఉదయం భోజనం మానేసినట్టే అవుతుంది' అన్నారు. ఈ ప్రభావం అత్యధికంగా తక్కువ ఆదాయ గల దేశాలపై ఉండనుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇప్పటికే ఉన్న పోషకాహార లోపం మరింత తీవ్రతరమవుతుందని హెచ్చరించారు. ఈ ప్రభావం అత్యధికంగా పేదలపై ఉంటుందని.. ఇప్పటికే 80కోట్ల మంది పోషకాహారం లోపంతో బాధపడుతుండగా.. వారి పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అధ్యయనం కేవలం శాస్త్రవేత్తలు, పాలసీ మేకర్లకే కాకుండా ప్రతిరోజూ రెండుపూటలా భోజనం చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ హెచ్చరికలాంటిదన్నారు.

వాతావరణ మార్పులతో..ప్రసుతం మొక్కజొన్న, సోయాబిన్ ఉత్పత్తికి కేంద్రంగా ఉన్న అమెరికా మిడ్‌వెస్ట్ భవిష్యత్‌లో అత్యంత ప్రభావితమైన ప్రాంతాల్లో ఒకటిగా ఉండనుందని అధ్యయనం పేర్కొంది. వాతావరణ మార్పు ఉష్ణోగ్రతలో తీవ్ర పెరుగుదల, వర్షపాత నమూనాలలో అస్థిరత, వేడిగాలుల ఫ్రీక్వెన్సీ పెరుగుదలకు కారణమవుతుందని భావిస్తున్నారు. దాని కారణంగా నేల తేమ తగ్గుతుంది. పరాగసంపర్కం ప్రక్రియ దెబ్బతింటుంది. పంటలు ముందుగానే వాలిపోవడం లేదంటే ఎండిపోవడం జరుగుతుంది. అదే సమయంలో కెనడా, రష్యా, చైనా వంటి చల్లని దేశాలలో కొంత ఉపశమనం లభించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే చర్యలు తీసుకోకపోతే..2025 నాటికే ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా పంట ఉత్పత్తి 8 శాతం వరకు తగ్గిపోవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇది కార్బన్ ఎమిషన్లు తగ్గినా.. పెరిగినా ఇదే జరుగుతుందని చెబుతున్నారు. ఎందుకంటే కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికర వాయువులు వందల ఏళ్ల పాటు వాతావరణంలో ఉండడమే కారణం. వాతావరణ అనుకూల వ్యవసాయ సాంకేతికత, నిధులు సమకూర్చడం, ప్రభుత్వ సహాయంతో రైతులకు మద్దతు ఇచ్చినట్లయితే ఈ నష్టాన్ని కొంత మేరకైనా తగ్గించవచ్చని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ఇది సాధ్యపడాలంటే ప్రపంచవ్యాప్తంగా స్థాయిలో పాలసీ తీసుకురావడంతో పాటు తక్షణ చర్యలు, కఠిన నిర్ణయాలు అవసరమని నిపుణులు స్పష్టం చేశారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..



మీద చిన్నపాటి బుడిపెలతో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అవేనండీ.. బోడకాకర కాయలు. కొన్ని ప్రాంతాల్లో వీటిని అడవి కాకర అని, కొందరు ఆగాకర కాయలు అని కూడా పిలుస్తారు. ఇవి కేవలం వర్షాకాలం సీజన్‌లోనే వస్తాయి. అయితే ఈ సీజన్‌లో వచ్చే ఈ కాయలను చాలా మంది ఇష్టంగా తింటారు. వీటితో వేపుడు, పులుసు, టమాటా కూర చేసుకుని తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. అయితే బోడ కాకరకాయలు మనకు ఎన్నో పోషకాలతోపాటు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ సీజన్‌లో లభించే ఈ కాయలను విడిచిపెట్టకుండా తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. బోడ కాకరకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.

ోగ నిరోధక శక్తికి..100 గ్రాముల బోడ కాకరకాయలను తినడం వల్ల సుమారుగా 30 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. ఈ కాయల్లో 80 శాతం నీరు ఉంటుంది. ప్రొటీన్లు 3 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, విటమిన్లు సి, ఎ, బి1, బి2, బి3, బి9, పొటాషియం, ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్, మాంగనీస్ వంటి పోషకాలు ఈ కాయల్లో అధికంగా ఉంటాయి. ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు సైతం వీటిల్లో అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. బోడకాకర కాయలలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థ కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

అల్సర్లు, పైల్స్ ఉంటే..బోడకాకర కాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే సులభంగా జీర్ణం అవడమే కాదు, వీటిల్లో ఉండే లాక్సేటివ్ గుణాల కారణంగా ఈ కాయలు మలబద్దకాన్ని తగ్గిస్తాయి. సుఖ విరేచనం అయ్యేలా చేస్తాయి. ఈ కాయలన తినడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా జీర్ణాశయ అల్సర్లు, పైల్స్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. బోడకాకర కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సాధారణ కాకరకాయ మాదిరిగానే ఈ కాయలు కూడా షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. చేదు ఉండవు కనుక ఇష్టంగా తినవచ్చు. షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

గుండె ఆరోగ్యానికి..బోడకాకర కాయలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న కారణంగా శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ఈ కాయలను తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. వీటిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఈ కాయల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ కాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఈ సీజన్‌లో లభించే బోడకాకర కాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజూ పరగడుపునే పుదీనా ఆకులను తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

పుదీనా ఆకులు ఎంతో రుచిగా, చక్కని వాసనను కలిగి ఉంటాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే వీటిని వంటల్లో వేస్తుంటారు. దీంతో వంటలకు చక్కని వాసన వస్తుంది. అవి రుచిగా కూడా ఉంటాయి. అయితే ఆయుర్వేద ప్రకారం పుదీనా ఎన్నో అద్భుతమైన గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని అనేక ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. పుదీనా ఆకులను రోజూ ఉదయం పరగడుపునే తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఉండే ఔషధ గుణాలు అనేక వ్యాధులను తగ్గిస్తాయని వారు అంటున్నారు. పుదీనా ఆకులు జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే ఈ ఆకులను తింటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.



కొవ్వు కరిగేందుకు..పుదీనా ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. పుదీనా ఆకులను తినడం వల్ల దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. పుదీనా ఆకులను ఉదయం తింటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. ఇది క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఆహారం తక్కువగా తింటారు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఇది కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పుదీనా ఆకుల్లో సహజసిద్ధమైన డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఖాళీ కడుపుతో ఈ ఆకులను తింటే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. ఆయా భాగాల పనితీరు మెరుగు పడుతుంది.

శ్వాసకోశ సమస్యలకు..పుదీనాలో మెంథాల్ ఉంటుంది. ఇది సహజసిద్ధమైన డికంజెస్టెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. అలాగే దగ్గు, జలుబు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనాను తీసుకోవడం వల్ల దాని వాసనకు, అందులో ఉండే సమ్మేళనాలకు ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మూడ్ బాగుంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

చర్మ సంరక్షణకు..పుదీనాలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, రోజ్‌మరినిక్ యాసిడ్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి ఉంటాయి. ఇవన్నీ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. పుదీనాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీని వల్ల మొటిమలు, మచ్చలు, ఇతర చర్మ సమస్యలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. పుదీనా ఆకులను పరగడుపునే 5 నుంచి 7 నమిలి తినాలి. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. ఈ విధంగా పుదీనా ఆకులను తీసుకుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.


## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 జూలై/ అక్షరం న్యూస్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం మరియు వేపలగడ్డ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మరియు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి పరిశీలించారు.

## సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

- సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపుతున్నాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 జూలై /అక్షరం న్యూస్ : కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను తక్కట్టుపెడుతున్న కేంద్రం తీరుకు నిరసనగా బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగి రావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక 'శేషగిరిభవన్'లో అయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులపై దాడికి పాల్పడోతోందని, ప్రజాస్వామ్య, రాజ్యంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువస్తున్న సంస్కరణలు, చట్టాలు దోపిడీ వర్గాలకు మేలుచేసే విధంగా ఉన్నాయని, కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం కుట్రచేస్తోందని, విమర్శించారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం చెందడంతో పేద, సామాన్య ప్రజలు రెండుపూటలా తినలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సమ్మె విజయవంతంకోసం జిల్లా వ్యాపితంగా సిపిఐ శ్రేణులు, అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న కేంద్రానికి సార్వత్రిక సమ్మె గుణపాఠం కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ప్రజలు, వ్యాపారవర్గాలు సమ్మెకు సహకరించాలని సాబీర్ పాషా కోరారు.

# ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలి

- నిన్న రైతు భరోసా,12 నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు
- ఆ తర్వాత రాజీవ్ వికాసం.
- తెలంగాణ రైజింగ్, దేశంలోని అన్ని రాష్ట్రాలు వచ్చి చూసేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.
- రాష్ట్రంలో ప్రతి కుటుంబం క్షేమంగా, సంతోషంగా ఉండేలా లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో సంక్షేమ పథకాలు.
- దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్.
- కేసముద్రం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 8(అక్షరం న్యూస్ )కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రగతి బాట భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,నిన్న రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం, ఈనెల 12 నుంచి డ్వాక్రా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ ఒక ఉత్సవంలా నిర్వహిస్తాం, ఆ తర్వాత నిరుద్యోగ యువత కోసం 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ఉత్సవంలా చేపడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వెన్నంటే ఉండి కీలకమైన సలహాలిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వేం నరేందర్ రెడ్డి ఎంతో కృషి ఉందని కొనియాడారు.ఈ దేశంలో అందరి గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, చేయి గుర్తును, ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం క్షేమంగా సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో లెక్క లేనన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ 18 గంటల పాటు రాష్ట్ర సంక్షేమం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. రూపాయి రూపాయి పోగుచేసి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాలు ఉండగా 90 లక్షల పైగా కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం అందుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ దేశంలోనే తెలంగాణ మోడల్ గా ఉండాలని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి వెళ్లేలా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. పంటలు పండించే రైతులకు రైతు భరోసా, బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుని సాగు చేస్తున్న రైతులకు రైతు రుణమాఫీ, పిల్లలు చదువుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఇంకా బాగా చదువుకుంటాం అనుకునే వారి కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం, ఇంట్లో పెద్దలు ఉంటే చేయూత పథకం కింద పెన్షన్, ఇంటిల్లిపాది తినేందుకు సన్న బియ్యం, వంట చేసుకోవడానికి 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్యం బాగా లేకపోతే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం, పనిచేసే శక్తి ఉంటే ఉపాధి హామీ పథకం కింద పని, చదువుకొని ప్రతిభ ఉంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, ప్రభుత్వ ఉద్యోగాలు దక్కని వారికోసం రాజీవ్ యువ వికాసం పేరిట 8000 కోట్లతో స్వయం ఉపాధి పథకం, మహిళలు ప్రయాణించేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలు ఇలా పుట్టిన బిడ్డనుంచి వృద్ధుడి వరకు ఏదో ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలోని ఏ ఒక్కరిని వదలకుండా ప్రజా ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని వివరించారు. భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పంచాయతీరాజ్ శాఖ మంత్రులు దనసరి సీతక్క, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ప్రభుత్వ విప్ రామ్ చందర్ నాయక్, ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఏ ఆర్ నాగరాజు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధికారులు మహబూబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో పాల్గొన్నారు.



# పిల్లల సంరక్షణ మన అందరి భాధ్యత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**


**జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ( డి సి పి యు ) సమావేశం.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 జూలై /అక్షరం న్యూస్ : జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ( డి సి పి యు) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమెరుగని నేత డాక్టర్ వైయస్సార్..

- ప్రజా సంక్షేమ పథకాల సృష్టి ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి..
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)

ఓటమెరుగని ధీరుడు, ప్రజా సంక్షేమ పథకాల సృష్టి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కొనియాడారు. దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా ఎదిగిన వైయస్సార్ విధానం అమోగం. ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, ఉందాతనం నేటి తరానికి ఆదర్శం అన్నారు. 33 ఏళ్లకే పిసిసి ప్రెసిడెంట్ గా ఎదిగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తాను పోటీ చేసిన ఏ ఒక్క ఎన్నికల్లో కూడా ఓడిపోలేదన్నారు. 6 సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు ఎంపీగా, మూడుసార్లు మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఓటమి ఎరుగని నేతగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఒక చరిత్రగా, ఇది వైయస్సార్ కు మాత్రమే సాధ్యమైందన్నారు. విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ఎవరి ప్రోద్బలం, పైరవీలు లేకుండా అర్హులైన వారందరికీ అందేవిధంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన చేసిన నాయకుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల, సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర అనుబంధ సంఘ అద్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, బాణాల లక్ష్మణ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జాకీర్ హుస్సేన్, లింగాల రవికుమార్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజ్జీ, గడ్డం వెంకటయ్య, తూములూరి లక్ష్మీ నరసింహారావు, పర్వత శ్రీనివాస్, హరినాథ్, శ్రీనివాస్, నల్లపు శ్రీనివాస్, యూసఫ్, రమణ, ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ, అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ప్రారంభమయ్యే మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి..

### మెగా ఆధార్ క్యాంప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 జులై /అక్షరం న్యూస్ : ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపులకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు మరియు ఆధార్ కార్డుల సవరణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

- **సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**
- **కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 జూలై /అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పుష్పగుచ్చం అందించి జిల్లా ఎస్పీ స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారితో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,సీఐ శివ ప్రసాద్,ఎస్సైలు పురుషోత్తం, విజయ కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# తెలగవరం గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు....

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు. సోమవారం ఆ గ్రామంలో

ఘనంగా నిర్వహించారు..కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సమాజానికి వివిధ సందర్భాలలో,పలు రకాలలో సేవలందించిన ఉమ్మడి రాష్ట్రాలలో మన అణగారిని ఆత్మబంధువులను ఎమ్మార్పీస్ ఆవిర్భావం సందర్భంగా సన్మానించుకోవాలన్న అన్న సూచన మేరకు గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘంగా వైద్య రంగంలో ఆర్ఎంపీగా విశేష సేవలు అందించి,దండోరా ఉద్యమానికి చేదోడు వాదోడుగా నిలిచినటువంటి జాతి ఆత్మీయుడు,గ్రామ ప్రజలకు సుపరిచితుడు, సౌమ్యుడు డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరావును గ్రామ పెద్దలు,ఎమ్మార్పీఎస్ నాయకులు,మహిళలు, యువతీ యువకులు పూలమాలలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.



ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ యువకులు ఏపూరి రామారావు,మేడి నరేష్,తేల్లూరి నిఖిల్, గణేష్,గొల్లమందల సతీష్, జీవన్,అభి,మహేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్జూర మొక్కలు నాటిన ఆప్కారి శాఖ



ఓదెల/ పెద్దపల్లి జూలై 08(అక్షరం న్యూస్ ) ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఖర్జూర మొక్కలను నాటిన ఆప్కారి ఎస్సై చిరంజీవి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గీత కార్మికుల ఉపాధి కోసం రాబోయే భవిష్యత్తులో జీవన ఉపాధి కోసం ఖర్జూర మొక్కలు పెట్టడం వల్ల గీత కార్మికులకు ఎంత దోహదపడుతుందని గీత కార్మికుల ఉపాధి కోసం ఆలోచించి మన శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు మొక్కలు తెప్పించాలని గీతా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది అని అన్నారు ఈ సందర్భంగా గీతా కార్మిక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ గీత కార్మిక సంఘం తరఫున ఎమ్మెల్యేకు ఆప్కారి శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం,మొక్కలు నాటే కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి నిర్వహించిన, కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్ద ఖర్జూర చెట్లు నాటిన గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్, ఉపాధ్యక్షుడు ముంజాల మహేందర్ గౌడ్, డైరెక్టర్స్ చింతల పరశురాం గౌడ్, పచ్చిమట్ల స్వామి గౌడ్, గట్టు అనిల్ గౌడ్, పోతుగంటి వెంకటేష్ గౌడ్, మరియు యూత్ సభ్యులు భూసారపు రాకేష్ గౌడ్, మార్క చందు గౌడ్, ఆమడగొని కుమార్ గౌడ్, కాసారపు రాజు గౌడ్, ఆమడగొని అజయ్ గౌడ్, పోతుగంటి అజయ్ గౌడ్, పాల్గొన్నారు.

## నేరేడలో ఘనంగా మొహర్రం వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పటేల్ ఆలస్యం నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో

100 ఏళ్లకు పైగా సాంప్రదాయ పద్ధతులతో మొహర్రం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ప్రధానంగా మొహరం నెలవంక కనబడిన దగ్గర్నుంచి మొహర్రం 10వ రోజు వరకు మద్యం మాంసం ముట్టరు మా గ్రామ ప్రత్యేకత అని అన్నారు. మా గ్రామంలో అన్ని కుల మతాలు బేధాలు లేకుండా ఈ పండుగని ఘనంగా అందరూ కలిసి నిర్వహించుకుంటారు. సోమవారం యౌమి ఆశుర అనగా మొహర్రం 10వ రోజు చివరి రోజు హజరత్ ఇమామే హసన్ హుస్సేన్ బలిదానాలకి గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆకారాలు పిర్ల రూపంలో తయారుచేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

ఈ ఊరేగింపు కార్యక్రమంలో బెల్లంతో చేసిన పానకాన్ని తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ గ్రామంలో ప్రత్యేకంగా అన్ని కులాల వాళ్ళు కలిసిమెలిసి ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలస్యం నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు పటేల్, మంకెన రమేష్, ఆలస్యం పెద్ద నరసింహారావు, కిలారు భూషయ్య, ఆలస్యం మధు ఆలస్యం ప్రసాద్, ఆలస్యం నాగేశ్వరరావు, వంకాయలపాటి సాయి కృష్ణ, వంకాయలపాటి మాధవరావు, నున్న తాజుద్దీన్, వడ్డేపూడి కృష్ణ వడ్డెపూడి ముత్తయ్య, ముజావర్ మదార్ సాహెబ్, పులిపాటి ఉపేందర్, అఫ్జల్,సొందు సాహెబ్, జానీ మియా రాంపురం, దూసరి గోపాలరావు, దూసరి నేతాజీ, పంగిడి బుజ్జా, సైదా జగ్గయ్యపేట, కోట బుచ్చలు, పగిలపల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో స్వర్గీయ ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జులై 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, షేక్. యాకూబ్ పాషా ఆధ్వర్యంలో అన్నారుగూడెంలో ప్రధాన రహదారి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద పేద విద్యార్థుల సమక్షంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి దంపతులు కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ,

# నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి...





### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)

నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జిఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ



చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 /వైరా (అక్షరంన్యూస్)

వైరా పట్టణంలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు వైరా పట్టణ రాజశేఖర్ రెడ్డి అభిమాన సంఘం బాధ్యలు పర్సా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఐఎన్ టియుసి వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్సా రవి, వైరా పట్టణ నాయకులు ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పర్సా పిచ్చయ్య, మోహన్ రెడ్డి, ఇజ్జగాని సత్యం (నిప్పు ), పర్సా శ్రీను, గున్నాల సురేష్, రేచర్ల సత్యం, ధర్నా వెంకటేశ్వర్లు, మిట్టపల్లి సైదులు, దేవళ్ల గోవిందరావు, మోదుగు లక్ష్మయ్య, కర్నాటి హనుమంతురావు, చెరుకూరి కిరణ్, దేవళ్ళ దినేష్, ఎదునూరి శ్రీను (బుజ్జి ), తోటకూర వీరబాబు పిడియాల వినోద్, %ంఎ% అన్వర్, పణితి శ్రీను, కొల్లు రమేష్, వంశీ, ఉదయ్, పున్నారావు, సిద్దు, టిల్లు మురళి తదితరులు పాల్గొన్నారు....

## మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ జయంతి

**ఘన నివాళులు అర్పించిన..టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి,**

**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్**



**యాదవ్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ వైరా (అక్షరంన్యూస్)

దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని, హైదరాబాద్ పంజాగుట్టలోని ఆ మహనీయుని విగ్రహానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ మాజీ ఎంపీ కెవిపి రామచంద్ర రావు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ వారి తో కలసి ఘనంగా నివాళులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ అర్పించారు.

## విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..**





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)

విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం...

**జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 (అక్షరంన్యూస్)

సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ 2025%-%26 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణలు, అసాధారణ ప్రతిభాపాటవాలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్య సాహస కార్యక్రమాలు తదితర అంశాలలో అవార్డులను అందజేయబడతాయని సంక్షేమ అధికారి తెలిపారు. ఈ అవార్డుల కోసం 5 ఏళ్ళు ఆ పైబడి, 18 ఏళ్ళు లోపు ఉన్న బాలబాలికలు (31 జూలై 2025 నాటికి) ఉండాలని తెలిపారు.

అవార్డును పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఏడేళ్లు ఆపైన బాలబాలికల కొరకు అద్భుతంగా కృషి చేసి వారి జీవితాల్లో మార్పు తెచ్చినవై ఉండాలని సంక్షేమ అధికారి అన్నారు. అర్హులైన బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలు ఆన్ లైన్లో %ష్ట్రజూం://ఖుఖుతీం.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లో 31 జూలై, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు, అట్టి దరఖాస్తు కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కలెక్టరేట్, రెండవ అంతస్తు, రూమ్ నె%శీ%. ఎస్ 31, వి.వి. పాలెం, ఖమ్మం నందు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి స్వయంగా గ్రీన్ ఫీల్డ్ హైవే గండగలపాడు వద్ద పరిశీలన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ వైరా ( అక్షరంన్యూస్)

గండగలపాడు రైతులు ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వల్ల తలెత్తిన సమస్యలు పై సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అను దీప్ కి వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి స్వయంగా గ్రీన్ ఫీల్డ్ హైవే గండగలపాడు వద్ద పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు , ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జి నరసింహారావు మంగళవారం వైరా తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు ఆర్ ఐ తో కలిసి గ్రీన్ ఫీల్డ్ హైవే గండగలపాడు వద్ద ధ్వంసం అయిన పంట కాలువలు, పంట పొలాల్లో కి దారి సమస్యలు పరిశీలన చేశారు. నివేదిక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళి రైతులు ఇబ్బందులు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని అన్నారు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, బాధిత రైతులు మల్లెంపాటి రామారావు, చిత్తారు మురళి పుచ్చకాయల రామయ్య, కామినేని రవి, గుమ్మా నరిసింహరావు, అమరనేని కృష్ణ , కిన్నెర మోతి తదితరులు రైతులు సమస్యలు అధికారులకు వివరించారు.

## మల్లవరం మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు ఆధ్వర్యంలోమాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 8/ తల్లాడ (అక్షరంన్యూస్)

అపర భగీరధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మల్లవరం గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు అందరూ పాల్గొని వైయస్ కు ఘనంగా నివాళులర్పించి వైయస్సార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరం మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు తోట కృష్ణయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గిదేవర సీతారామయ్య దుగ్గిదేవర కృష్ణయ్య (బొమ్మలు) యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర రవీంద్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనకొండ ఉపేందర్ కిసాన్ సెల్ మండల కార్యదర్శి ధనకొండ నరసింహారావు తోట మురళి తోటశ్రీను పసుపులేటి రాము కటికి బద్రి కటిక ఉపేందర్ కటికి రాము కటిక శ్రీరామ్ మూర్తి ఎర్రి శ్రీను ధనకొండ వెంకట నరసింహారావు తోట సైదులు కటికి సైదులు కటికి కొండయ్య గాదె సైదులు దుగ్గిదేవర వెంకటకృష్ణారావు గాదె ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 8 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేశారు .అనంతరం తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి ని తలుచుకుంటూ వారు మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల వెలుగును నింపిన మహనీయుడని వైయస్ రాజశేఖర్ రెడ్డి మార్గం ఎప్పటికీ అనుసరణీయం పేదరిక నిర్మూలనకు మందు విద్య, వైద్య ఆరోగ్యమని సుత్రికరించిన సామాజిక వైద్యుడు మరణం లేని మహనీయుడు రైతు బాంధవుడు సంక్షేమ పథకాల రూపకర్త ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన రాజశేఖర్ రెడ్డి యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి,ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య, యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, బుజ్జి బాబు, ఎక్కిరాల నాగేశ్వరరావు, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎస్కె జమాల్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా

**విలన్‌గా హాలీవుడ్ నటుడువిల్ స్మిత్ అంటూ ప్రచారం**



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్

**డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా**



ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటు-ంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.

# హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దీని రన్-టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, -క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. 'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.




# పెళ్లి పేరుతో నమ్మించి లైంగిక వేధింపులు

క్రికెటర్ యష్ దయాల్‌పై కేసు నమోదు చేశారు. ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు యశ్ దయాల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యశ్ దయాల్ గత కొంతకాలం నుంచి తనను శారీరక, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపణలు చేసింది. ఆదివారం అర్ధరాత్రి ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు ముఖ్యమంత్రి ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో ఈ విషయాన్ని లేవనెత్తడంతో పోలీసులు ప్రాథమికంగా వివరాలు సేకరించిన తరువాత బౌలర్ యశ్ దయాల్ పై చర్యలు చేపట్టారు. మహిళ యష్ దయాల్‌తో ఐదు సంవత్సరాలుగా సంబంధం కలిగి ఉంది. క్రికెటర్ పెళ్లి చేసుకుంటానని తనను నమ్మించి మోసం చేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో మోసం చేసిన తను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. తాను యశ్ దయాల్ కుటుంబానికి తెలుసునని, క్రికెటర్ ను కూడా తన కుటుంబసభ్యులకు పరిచయం చేశానని చెప్పింది. యశ్ దయాల్ కుటుంబం సైతం తనను "కోడలిగా" అంగీకరించారని, దాంతో తన నమ్మకం రెట్టింపు అయిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. కానీ శారీరక అవసరాలు తీర్చుకున్నాక, పెళ్లి చేసుకోకుండా మోసం చేశాడని ఘజియాబాద్ కు చెందిన యువతి ఆరోపించింది..కొన్ని రోజుల కిందట బాధితురాలు ఫిర్యాదు చేయగా.. ఆమె నుంచి వివరాలు సేకరించిన పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 69 కింద యశ్ దయాల్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కుటుంబం తనను అంగీకరించడంతో పెళ్లి పేరుతో తనతో లైంగిక సంబంధం పెట్టుకుని.. ఇప్పుడు ముఖం చాటేస్తున్నాడని యశ్ దయాల్‌పై మహిళ సంచలన ఆరోపణలు చేసింది. బాధితురాలి ప్రకానం.. యశ్ దయాల్ పలువురు మహిళలతో సంబంధం కలిగి ఉన్నాడు. తనతో పాటు పలువురు యువతులను పెళ్లి పేరుతో యశ్ దయాల్ మోసం చేశాడు. సహాయం కోసం మహిళా హెల్ప్‌లైన్ 181కి ఫోన్ చేశానని ఆమె పేర్కొంది. పోలీస్ స్టేషన్ ఈ విషయం ముందుకు సాగలేదు. దాంతో తనకు న్యాయం చేయాలని ఆమె ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించింది. తన వాదనలకు మద్దతుగా ఫోటోలు, కాల్ రికార్డులు, ఇతర ఆధారాలను పోలీసులతో పంచుకున్నానని మహిళ పేర్కొంది. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎంవో అధికారులను ఆదేశించింది. ప్రేమ, పెళ్లి పేరుతో ఇంకెంత మంది మహిళల జీవితాలతో యశ్ దయాల్ ఆడుకుంటున్నాడోనని బాధితురాలు అంటోంది..కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహిళ సాక్ష్యాలను, వాంగ్మూలాన్ని పరిశీలించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. అయితే, యష్ దయాల్‌ను ఇప్పటివరకు అదుపులోకి తీసుకోలేదు. తదుపరి ధృవీకరణ, విధానపరమైన చర్యల తర్వాత ఏదైనా అరెస్టు చేస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు.న్యాయం కోసం, గౌరవం కోసం పోరాడటానికి తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు బాధితురాలు చెప్పారు. ఇది ప్రతీకారేచ్ఛతో చేసిన పని కాదని ఫిర్యాదుదారు స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న ఇతర మహిళలకు ధైర్యాన్ని ఇవ్వాలని బయటకు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అభిమాన క్రికెటర్ కోసం త్యాగం

వియాన్ ముల్డర్.. ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు. దక్షిణాఫ్రికా తాత్కలిక కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ముల్డర్.. జింబాబ్వేపై అద్భుత ఇన్నింగ్స్ (367 నాటౌట్)తో ఆకట్టుకున్నాడు. మరో 34 పరుగులు చేస్తే.. టెస్టుల్లో బ్రియాన్ లారా (400) అత్యధిక పరుగుల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉన్నా వద్దనుకున్నాడు. లారా మీద గౌరవంతో రికార్డుకు చేరువగా వచ్చినా ఆగిపోయాడు. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 626 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.బ్రియాన్ లారా అంటే తనకు ఎంతో ఇష్టమని.. ఆయనపై ఉన్న గౌరవం తనకు డిక్లేర్ చేయాలని అనిపించిందని వియాన్ ముల్డర్ ఇన్నింగ్స్ అనంతరం చెప్పాడు. "బ్రియాన్ లారా ఒక లెజెండ్. అతను ఇంగ్లాండ్‌పై 400 పరుగులు చేశారు. ఈ రికార్డు లారా వంటి గొప్ప బ్యాటర్‌పైనే ఉండాలి. ఆయనే నాకు స్ఫూర్తి. ఆ స్థాయి ఉన్న వ్యక్తి రికార్డును నిలబెట్టుకోవడానికి అర్హులు. నాకు మరో అవకాశం వచ్చినా ఆ రికార్డును దాటే ప్రయత్నం చేయను" అంటూ ముల్డర్ చెప్పుకొచ్చాడు. దక్షిణాఫ్రికా తరుపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా ముల్డర్ నిలవగా.. ఓవరాల్‌గా ఐదో స్థానంలో నిలిచాడు. ముల్డర్ నిర్ణయంత దక్షిణాఫ్రికా కోచ్ శుక్రీ కాన్రాడ్‌తో కూడా ఏకీభవించారు. "బ్రియాన్ లారా వంటి లెజెండ్ రికార్డును ఉంచనివ్వండని ముల్డర్ నాతో కూడా అన్నాడు. నా విధి ఎలా ఉంటుందో నాకు ఎప్పటికీ తెలియదని.. కానీ బ్రియాన్ లారా రికార్డు అంటే అలాగే ఉండాలని ముల్డర్ అన్నాడు." అని శుక్రీ కాన్రాడ్ తెలిపారు.ఈ ఇన్నింగ్స్‌లో 334 బంతులు ఎదుర్కొన్న ముల్డర్.. 49 ఫోర్లు, నాలుగు సిక్సర్ల సాయంతో 367 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సరికొత్త రికార్డు సృష్టించే అవకాశం ఉన్నా.. తనకు స్ఫూర్తిగా నిలిచిన ప్లేయర్‌పై అభిమానంతో ఆగిపోయిన ముల్డర్‌పై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. అతడిని కలియుగంలో ఏకలవ్యుడు అంటూ పొగుడుతున్నారు. ఇక ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 236 పరుగుల ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించింది.

# ఓటమిపై స్టోక్స్ కుంటిసాకులు

ఇండియాతో జరిగిన రెండో టెస్టులో 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లాండ్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో బర్మింగ్ హామ్ వేదికపై తన ఫస్ట్ ఎవర్ విక్టరీని టీమిండియా నమోదు చేసింది. అయితే మ్యాచ్ ముగిశాక ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఓటమిపై తన అక్కసును వెల్లగక్కాడు. బర్మింగ్ హామ్ పిచ్ ఉపఖండపు పిచ్ ను పోలి ఉందని, అందుకే తాము ఓడిపోయామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. ఉపఖండపు పిచ్ లపై రెగ్యులర్ గా టీమిండియా ప్లేయర్లు ఆడతారని, తమకు అంతగా అలవాటు లేకపోవడంతో తేలిపోయామని పేర్కొన్నాడు. నిజానికి తొలి టెస్టులో అనూహ్య విజయంతో రెండో టెస్టులో విజయగర్వంతో ఇంగ్లాండ్ బరిలోకి దిగింది. అయితే చక్కని ప్రణాళికతో బరిలోకి దిగిన భారత్ అద్భుత విజయం సాధించింది. తాజాగా ఇలా పిచ్ పై నిందలు వేసి, తమ తప్పు లేదని స్టోక్స్ చెప్పడంపై భారత ఫ్యాన్స్ మండి పడుతున్నారు. ఇండియాలో ఓడిపోయినా, ఇంగ్లాండ్ లో ఓడిపోయినా ఉపఖండపు పిచ్ ల వల్లే ఓడామని ఎలా చెబుతున్నారని విమర్శించారు. నిజానికి బ్యాటింగ్ వైఫల్యంతోనే ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఓడిపోయింది. కొంతమంది ఆటగాళ్లపై అతిగా ఆధారపడటం, పరిస్థితులకు సంబంధం లేకుండా బజ్ బాల్ తరహా ఆటతీరుతో చతికిల పడింది. తొలి టెస్టులో అరడజనుకు పైగా క్యాచ్ లు జారవిడవడంతోనే ఇంగ్లాండ్ గెలిచింది. క్యాచ్ లు సరిగ్గా పట్టినట్లయితే ఆ మ్యాచ్ లోనూ ఓడిపోయేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక వ్యూహం ప్రకారమే బ్యాటింగ్ పిచ్ లు తయారు చేసి, ఇప్పుడు బొక్క బోర్లా పడటంతో ఆ పిచ్ లను విమర్శించడం సరికాదని హితవు పలుకుతున్నారు. నిజానికి ఎడ్జ్ బాస్టన్ పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా చేసి, బౌండరీలైన్ ను కూడా 60 మీటర్లకు కుదించారు. భారత్ బలమైన బౌలింగ్ లైనప్ ను చూసి, ఇంగ్లాండ్ ఈ ఏర్పాట్లు చేసుకుంది. అయితే తమకు బలమైన బ్యాటింగ్ విఫలం కావడంతోనే ఇంగ్లాండ్ పరాజయం పాలైంది. ముఖ్యంగా ఓపెనర్లపై అధికంగా ఆధారపడటం ఆ జట్టు కొంపముంచుతోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609